క్లుప్తంగా

క్రీడలతో స్నేహభావం పెంపు



వాలీబాల్ క్రీడాకారులతో మోహన్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): స్నేహభావాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నీని మిరుదొడ్డిలో శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువకులు క్రీడారంగంలో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. గెలుపుతో పొంగి పోకుండా ఓటమితో కుంగి పోకుండా ఉన్న ప్రతి క్రీడాకారుడు క్రీడారంగంలో రాణిస్తాడన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే క్రీడా రంగంలో యువతీ యువకులు కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి, లింగుపల్లి సర్పంచ్ జోగ్యారి బాల్‌నర్సింహులు, ఉప సర్పంచ్ కనకయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ నంట బాపురెడ్డి, మాజీ ఎంపీటీసీలు గొట్టం భైరయ్య, ధార స్వామి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ధర్మారం బాబు, మంజీర యూత్ అధ్యక్షుడు తోట వెంకట్‌రెడ్డి, నాయకులు ధర్మారం మల్లయ్య, రాజేందర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న వెంకట్‌రెడ్డి

వర్గల్(గజ్వేల్): మండలంలోని గుంటిపల్లి బీరప్ప ఆలయ అభివృద్ధికి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి రూ.30 వేల విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని శనివారం ఆలయ కమిటీ ప్రతినిధులకు ఆయన అందజేసి, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారమందిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయన వెంట పుల్లయ్య తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీలో సామూహిక సీమంతాలు



గర్భిణులకు పండ్లు అందజేస్తున్న సర్పంచ్ కేత

రాయపోలు(దుబ్బాక): దౌల్తాబాద్ మండలం లింగరాజుపల్లిలో సామూహిక సీమంతాలు ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామానికి చెందిన గర్భిణులందరికీ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు దుస్తులు, పండ్లు, గాజులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కేత, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబు



చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన నాయకమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ముస్తాబైంది. ఆదివారం నుంచి గురువారం వరకు ఐదురోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బోనాలు, గణపతి పూజ, పుణ్యహవచనంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం



నగదు అందజేస్తున్న కవిత

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని పెద్దతండా గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఉపసర్పంచ్ గుగులోతు కవితతిరుపతి రూ.10వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో ముందంజ

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



హుస్నాబాద్: ఎన్‌హెచ్‌ఆర్ సబ్ డివిజన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే హుస్నాబాద్ నియోజకవర్గం సంక్షేమ, అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఆర్‌అండ్‌బీ సబ్ డివిజన్ కార్యాలయం, ఎన్‌హెచ్ ఆర్ సబ్ డివిజన్ కార్యాలయాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, ఎంపీపీలు లకావత్ మానస, మాలోతు లక్ష్మి, జెడ్పీటీసీ భూక్య మంగ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజని, కౌన్సిలర్ స్వర్ణలత, ఆర్‌అండ్‌బీ డీఈ రామకృష్ణ, ఎన్‌హెచ్ ఆర్ ఈఈ మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అక్కన్నపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ హాజరై మాట్లాడారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండల కేంద్రం జగదేవ్‌పూర్‌లో రహదారులు, భవనాల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కార్యాలయాన్ని శనివారం ఎంపీపీ బాలేషంగౌడ్, ఆర్‌అండ్‌బీ ఈఈ బాలప్రసాద్, గడా అధికారి ముత్యంరెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఏఈ ధన్‌రాజ్, నాయకులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవ వేడుక నిర్వహించారు. అనంతరం పారిశుధ్య వాహనాలకు పూజ చేశారు.

అభివృద్ధిలో ఆదర్శం

గజ్వేల్: సీఎం కేసీఆర్ కృషి వల్ల గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో ఆదర్శంగా మారుతోందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు కొనియాడారు. శనివారం గజ్వేల్‌లోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్(ఐఓసీ)లో ఆర్‌అండ్‌బీ ఈఈగా పదోన్నతి పొందిన బాలప్రసాద్ బాధ్యతల స్వీకారం, ఆయన నూతన కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గజ్వేల్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా కేసీఆర్ ముందుకుసాగుతున్నారని చెప్పారు. అభివృద్ధిలో ఆర్‌అండ్‌బీ శాఖ ప్రధాన భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. సీఎం చొరవ ఫలితంగా ఆర్‌అండ్‌బీకి ఈఈ కార్యాలయం మంజూరు కావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో 'గడా' ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పీటీసీ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, బయ్యారం సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మర్కూక్(గజ్వేల్): సంక్షేమమే స్వర్ణయుగమని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా దివ్యాంగులకు అదనంగా పింఛన్ పెంచడంతో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్: బాలప్రసాద్‌కు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



చేర్యాల(సిద్దిపేట): చైర్‌పర్సన్ స్వరూపరాణిని సన్మానిస్తున్న మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్



రాయపోలులో మాట్లాడుతున్న ఎంపీపీ అనిత

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



హుస్నాబాద్: క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

సిద్దిపేటజోన్: దివ్యాంగుల ఆసరా పింఛన్ మరో వెయ్యి రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సంఘం ప్రతినిధి దండు శంకర్ ఆధ్వర్యంలో దివ్యాంగులు సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వం రూ.3016ను రూ.4016 చేయడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు.

ములుగు(గజ్వేల్): దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొన్యాల బాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని క్షీరసాగర్ గ్రామంలో దివ్యాంగులు శనివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో దివ్యాంగులతో పాటు ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నర్సింగరావు, బాలేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): మండలంలోని మంగోల్ గ్రామంలో శనివారం సర్పంచ్ పుల్లోజు కిరణ్‌కుమార్‌చారి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ లగిశెట్టి కనకయ్య, వార్డుసభ్యులు మహేందర్, నాయకులు ముష్టం శ్రీనివాస్‌గౌడ్, దాసరి నర్సింలు పాల్గొన్నారు.



సిద్దిపేటజోన్: క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

హుస్నాబాద్: పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ చిత్రపటానికి దివ్యాంగులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు గంటల లింగయ్య, కాయిత నవీన్‌రెడ్డి, వెంకటేశ్, సంపత్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం



పార్టీ కండువా కప్పుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌రూరల్: పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని సీఎం మినీ క్యాంపు కార్యాలయంలో శనివారం వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను చేపట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

సిద్దిపేటకమాన్: ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు రవిబాబు తెలిపారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని పంచాలి, బోధించాలి అనే డిమాండ్‌తో గత నెలలో జిల్లా కలెక్టర్లకు, అధికారులకు వినతిపత్రం ఇచ్చినా వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజు, లక్ష్మణ్, బాబు, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన దినోత్సవం జరిగిందా.. లేదా?

మద్దూరు(హుస్నాబాద్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించాల్సిన సుపరిపాలన దినోత్సవాన్ని దూళ్మిట్ట మండలంలో అధికారులు నిర్వహించలేదు. ఈ విషయమై ఇన్‌చార్జి తహసీల్దార్ (డిప్యూటీ తహసీల్దార్) గోపాల్‌ను వివరణకు ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. అనంతరం సుపరిపాలన జరిగిందని, ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ హాజరయ్యారని ఇన్‌చార్జి తహసీల్దార్ (డిప్యూటీ తహసీల్దార్) గోపాల్ విలేకరులకు వాట్సాప్ ద్వారా సమాచారం అందించారు. ఈ విషయంపై ఎంపీడీఓ శ్రీనివాస్‌గౌడ్‌ను ఫోన్‌లో సంప్రదించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష ఏర్పాట్లలో ఉండటంతో సుపరిపాలన కార్యక్రమానికి హాజరుకాలేదని వివరణ ఇచ్చారు. తహసీల్దార్, ఎంపీడీఓలు సంయుక్తంగా పాల్గొనవలసిన ఈ కార్యక్రమం నిర్వహణపై ఇద్దరు అధికారులు ఇచ్చిన సమాధానాలలో తేడాలు ఉండటంతో.. అసలు ఈ సుపరిపాలన దినోత్సవం నిర్వహించారా? లేదా? అనేది ప్రశ్నగా మిగిలింది.

ఆర్థికసాయం

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండలంలోని కూటిగల్, కొండాపూర్ గ్రామాలకు చెందిన దాసారం బాలయ్య, మూడవత్ సోమ్లాలు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.



బాధితులకు నగదు అందజేస్తున్న కిరణ్‌కుమార్

సృజనాత్మకత వెలికితీసేందుకు శిక్షణ అవసరం

కొండపాకగజ్వేల్): విద్యార్థుల్లో సృజనాత్మకతలు వెలికితీసేందుకు వేసవి శిక్షణ దోహదపడుతుందని మండల విద్యాధికారి పి.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఖమ్మంపల్లి హైస్కూల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన వేసవి శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పధాలు పెంచే విధంగా జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. ప్రశ్నించే తత్వం అలవర్చుకోవడంతో విజ్ఞానాన్ని మరింత పెంచుకోవచ్చన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు మొలుగు బాలరాజు మాట్లాడుతూ.. మహిళా సాధికారకత, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ నేటి సమాజానికి ఎంతో అవసరమన్న విషయమై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలన్నారు. సిద్దిపేట జిల్లా మొదటి మహిళా మెజీషియన్ చెన్నోజి లక్ష్మి మ్యాజిక్‌తో విద్యార్థులను అలరించారు. అనంతరం ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు రామేశ్వర్‌రెడ్డి, బాలరాజు, రవి, ఎంపీటీసీ యాదగిరి, యువకులు తదితరులు పాల్గొన్నారు.



మెజీషియన్ లక్ష్మిని సన్మానిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి

ఆన్‌లైన్ ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలి



మంత్రి హరీశ్‌రావుతో దళిత సంఘాల నాయకులు

గజ్వేల్‌రూరల్: ఆన్‌లైన్ ద్వారానే దళితబంధు పథకం లబ్ధిదారులను ఎంపిక చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి హరీశ్‌రావుకు డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.శంకర్ విన్నవించారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో శనివారం హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో శంకర్ మాట్లాడుతూ.. రెండేళ్లుగా దళితబంధుకు కేటాయించిన నిధులను ఖర్చు చేయకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయని, దళితబంధు లబ్ధిదారుల ఎంపికను ఆన్‌లైన్ ద్వారా ఎంపిక చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరామన్నారు. అదే విధంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మన్, సభ్యులను నియమించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ప్రసాద్, సత్యం తదితరులున్నారు.

గజ్వేల్‌లో మూసి ఉన్న వ్యాపార సముదాయాలు



గజ్వేల్‌రూరల్: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జీఎస్టీ అధికారులు తనిఖీలు చేపడుతున్నారనే సమాచారంతో పలువురు వ్యాపారులు తమ దుకాణ సముదాయాలను మూసి ఉంచడంపై ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. మున్సిపాలిటీ పరిధిలో శనివారం బట్టల దుకాణాలు, మొబైల్ షాపులు, బంగారు ఆభరణాల దుకాణాలతో పాటు పలు వ్యాపార సముదాయాలను మూసి ఉంచారు. ప్రజలు, వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువులు, సామగ్రిపై జీఎస్టీ పేరుతో డబ్బులను అదనంగా వసూలు చేసే వ్యాపారులు పన్నులు కట్టకుండా మోసం చేయడంపై మండిపడుతున్నారు. అధికారులు తనిఖీలకు వచ్చిన సందర్భంలో వ్యాపార, వాణిజ్య సముదాయాలను మూసి ఉంచడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ కుమారస్వామి శనివారం తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ లకావత్ మానస అధ్యక్షతన జరిగే సమావేశానికి వివిధ శాఖల అధికారులు తప్పక హాజరుకావాలన్నారు. అభివృద్ధి పనుల నివేదికతో అధికారులు ఉదయం11 గంటల వరకు ఉండాలని, సర్పంచ్‌లు ఎంపీటీసీలు సమావేశానికి హాజరై అభివృద్ధి పనుల చర్చలో భాగస్వాములు కావాలన్నారు.

ధరణి పోర్టల్‌తో రైతులకు తప్పని ఇబ్బందులు



కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

గడపగడకూ కాంగ్రెస్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

కోహెడరూరల్(హుస్నాబాద్): ధరణి పోర్టల్‌తో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాగసముద్రాల గ్రామంలో పల్లెపల్లెకూ ప్రవీణ్ అన్న గడపగడకూ కాంగ్రెస్ అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టబోయే పథకాలను వివరించారు. అనంతరం వ్యవసాయదారు కూలీలతో మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని బీఆర్‌ఎస్ ప్రభుత్వ మాయమాటలతో ప్రజలు మోసపోతున్నారన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, నాయకులు సుధాకర్, బాలకిషన్, జైరాజు, శ్రీనివాస్, చింతకింది శంకర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన ఎరుకల కృష్ణ, సంజయ్, సురేష్, వాసులు అనే అన్నదమ్ములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి వారి కుటుంబాలను పరామర్శి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షుడు చందు, మాజీ పీసీసీ సభ్యుడు చిట్టంపల్లి అయిలయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి అయిలయ్య, కౌన్సిలర్ రాజు, లావణ్యసది, శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి

చేర్యాల(సిద్దిపేట): పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న సందర్భంగా ఆర్టీఏ అధికారులు ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ పాఠశాలల బస్సులను సీజ్ చేయాలని ఏఐఎస్‌బీ జిల్లా అధ్యక్షుడు పుల్లని వేణు డిమాండ్ చేశాడు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల బస్సులకు ఆర్టీఏ అధికారులు సామర్థ్య పరీక్షలు నిర్వహించిన తర్వాతే అనుమతి ఇవ్వాలని కోరారు. ఫిట్‌నెస్ లేకుండా రోడ్లపైకి వస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాలను పరీక్షించాలని కోరారు. ఆయనతో నాయకులు మనోహర్, హరికృష్ణ, సుజిత్, రాజేశ్ ఉన్నారు.

12న ఎల్లమ్మ ఆలయంలో బహిరంగ వేలం

హుస్నాబాద్: పట్టణంలో ఎల్లమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి వచ్చిన వస్తువుల అమ్మకాలపై ఈ నెల 12న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి విశ్వనాథశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారికి వచ్చిన మిశ్రమ బియ్యం, ఎండు కుడుకలు, పోకలు, ఖర్జూరలు, పసుపు కొమ్ముల అమ్మకాలపై బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రోజు హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బీఆర్టీయూ స్టిక్కర్లు అందజేత

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని రాయవరం గ్రామంలో మండల ఆటోడ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పేర్ల రమేశ్ బీఆర్టీయూ స్టిక్కర్లను ఆటోడ్రైవర్లకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. లైసెన్సులు లేకుండా ఆటోలను నడపవద్దన్నారు. లైసెన్సు ఉన్న డ్రైవర్‌కు రూ.5లక్షల బీమా వర్తిస్తుందన్నారు. స్టిక్కర్లను ఆటోలకు అతికించుకోవాలన్నారు. బీఆర్టీయూ కార్డు ఉపయోగాలను డ్రైవర్లకు వివరించామన్నారు. కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే డబుల్ ఇళ్లు కేటాయించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

పాపన్నపేట(మెదక్): మండలంలోని బాచారం గ్రామంలో అర్హులకే డబుల్ బెడ్రూంలు పంపిణీ చేయాలని శనివారం పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో 48 డబుల్ బెడ్రూంలు మంజూరయ్యాయని చెప్పారు. స్థానిక నాయకుల సూచన మేరకు తాము గతంలో రూ.20వేల చొప్పున చెల్లించామని తెలిపారు. ఇప్పుడు తమకు ఎక్కువ డబ్బులు ఇచ్చేవారికి, తమకు నచ్చిన వారికి ఇళ్లు మంజూరు చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు అర్హులకే ఇళ్లు కేటాయించాలని వారు కోరారు. అనంతరం గూడు లేని వారికి ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లేశం, గ్రామస్తులు కృష్ణ, నారాయణ, లక్ష్మయ్య, రాధ, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బాచారం గ్రామస్తులు